# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- మంచం కింద మామ! ఊరికి పోదాం రావా!!?

  **- చెప్పులు**
- కాయ, పువ్వు లేని పంట?

  **- ఉప్పు పంట**
- చారల పాపకు దూది కుచ్చు!

  **- ఉడుత**

## పెద్దల మాట



మరణించిన సింహం కన్నా.. బతికున్న కుక్క మేలు.

**- మహాత్మా గాంధీ**

## టంగ్ ట్విస్టర్స్



He threw three free throws.

## రంగులేయండి






**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## హిందీ కథ

# గాడిది సదువు

**నస్రుద్దీన్‌కు** ఆయినె గాడిది అంటె మాలెస్క పాయిరం. ఒకపారి కచేరిల గూసొని నవాబ్ సాబ్ తోని గాడిది గురించి మాట్లాడుతాండు. అంతట్లకే ఎవలో సదువు ముచ్చట దీశిండ్లు. నస్రుద్దీన్.. ‘‘నా గాడిదికి మస్తు తెలివుంది. నేను సదువు గూడ నేర్పిత్త!’’ అంట అన్నడు. దానికి నవాబ్ సాబ్ నవ్వుకుంట.. ‘‘గట్లనా? నీ గాడిది సదువుడు మొదలువెడితే.. నేను నూరు రూపాలిత్త!’’ అంట వెలాన్ జేశిండు. గా మాటలినంగనే జెల్ది ఇంటికి వోయిండు నస్రుద్దీన్. ఎట్లనన్న గాడిదికి సదువు నేర్పాల్నని మస్తు ఇకమతులు జేశిండు. గాడిది మూతితాన వయ్యి వెట్టంగనే.. అది ఆసన జూశి ముక్కిర్వ వట్టింది. గిట్ల గాదని.. కమ్మకమ్మకు ఒక బార్లీ వెట్టిండు. ఆ ఆసనకు నాలికెతోని ఒక్కో కమ్మ బోర్లిచ్చుకుంట.. బార్లీలు దినవట్టింది గాడిది. గిట్ల ఆరం దినాలు జేసి.. మెల్లమెల్లగ కమ్మిడిశి కమ్మకు పండ్లు వెట్టవట్టిండు. అట్ల ఇంకొన్ని దినాలకు వయ్యిల బార్లీ వెట్టకుండనే.. గాడిది మూతి తాన వెట్టిండు. ఒకదినం జూశి.. నవాబ్ తానికి వోయిండు. ‘‘హుజూర్! నా గాడిదికి వయ్యి ఇయ్యుండ్లి.. సదువుద్ది!’’ అంట అన్నడు. గాడిది ముఖంతాన వెట్టంగనే.. బార్లీ ఆపతికి నాలికెతోని కమ్మలు ఒక్కోటి మర్లెయ్యవట్టింది. ‘‘సూడు సూడు! సదువుతాంది!’’ అంట ఒర్రవట్టిండు నస్రుద్దీన్.



... పత్తిపాక మోహన్

## అమర్చండి

E P S E H



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## మీకు తెలుసా?

ఆడవాళ్లు హ్యాండ్ బ్యాగులను వాడటం పూర్వకాలంలోనే మొదలైంది. క్రీ.పూ. మూడో శతాబ్దం నాటి ఈజిప్టు మమ్మీల్లోనూ మహిళల హ్యాండ్‌బ్యాగ్స్ కనిపించాయట.



## పద్యం - భావం

**పెట్టిన దినములలోపల**
**నట్టడవులకైన వచ్చు నానార్థములున్**
**బెట్టని దినముల(గనక(పు**
**గట్టెక్కిన నేమిలేదు గదరా సుమతీ!**

**తాత్పర్యం :** అదృష్టం ఉన్నట్లయితే.. అడవులలో ఉన్నా కావాల్సిన అన్ని ద్రవ్యాలనూ పొందగలవు. ఆ అదృష్టం లేక పోతే.. బంగారపు కొండ మీద ఉన్నప్పటికీ ఏవీ లభించవు.